RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932



PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 279 శుక్రవారం 09 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-


## హైడ్రా తొలి

# పోలీస్ స్టేషన్ ప్రారంభం

- హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయమని రేవంత్ వెల్లడి
- హైడ్రాకు సమకూర్చిన యంత్రాలు, వాహనాలను సైతం ప్రారంభించిన సీఎం
- హైడ్రాకు ముఖ్యమంత్రి అనేక అధికారాలు ఇచ్చారన్న రంగనాథ్




బుద్ధభవన్‌లో హైడ్రా తొలి పోలీస్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. హైడ్రాకు సమకూర్చిన యంత్రాలు, వాహనాలను సైతం సీఎం ప్రారంభించారు.

**ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ :** మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మనకు మనుగడ ఉండదని, 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరాన్ని కాపాడుకునేందుకు హైడ్రా ఉపయోగపడుతోందని - మిగతా 2 లో

## భారత్ అనుసరిస్తున్న

# శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దు




- సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో ర్యాలీ ప్రారంభం
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు
- భారీగా తరలివచ్చిన యువత

సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో ర్యాలీ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ ర్యాలీ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు జరిగింది. ఈ ర్యాలీలో సీఎంతో పాటు పలువురు ఉన్నతాధికారులు, కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. 140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. - మిగతా 2 లో

# ఏపీ లిక్కర్ స్కామ్

# రంగంలోకి ఈడీ

- ఏపీ మద్యం కుంభకోణంపై విచారణకు సిద్ధమవుతున్న ఈడీ
- విజయవాడ సిట్ అధికారులకు లేఖ రాసిన ఈడీ అధికారులు
- వేల కోట్ల రూపాయలు అక్రమ మార్గంలో తరలించారనే ఆరోపణలు
- సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ సర్టిఫైడ్ కాపీ ఇవ్వాలని ఈడీకి లేఖ

మద్యం కుంభకోణం కేసును దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సిద్ధమవుతోంది. వేల కోట్ల రూపాయలు అక్రమ మార్గంలో తరలించారనే ఆరోపణలు రావటంతో ఈడీ రంగ ప్రవేశం చేసేందుకు చర్యలు చేపట్టింది. మద్యం కేసుకు సంబంధించిన వివరాలను తమకు అందజేయాలని సిట్, విజయవాడ సీపీకి లేఖ రాసింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ 2002 ప్రకారం కేసు దర్యాప్తు చేస్తామని ఈడీ లేఖలో పేర్కొంది. మద్యం కుంభకోణంపై సీఐడీ అధికారులు - మిగతా 2 లో

## ఎల్‌జీ కంపెనీకి లోకేశ్

# శంకుస్థాపన




- 5 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్రపంచ స్థాయి తయారీ యూనిట్
- కూటమి ప్రభుత్వంలో తొలి అంతర్జాతీయ కంపెనీ నిర్మాణానికి శంకుస్థాపన
- శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ నిర్మాణానికి భూమిపూజ
- ఎల్‌జీ ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలు

కూటమి ప్రభుత్వంలో తొలి అంతర్జాతీయ కంపెనీ నిర్మాణానికి అడుగుపడింది. తిరుపతి సమీపంలోని శ్రీ సిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఏర్పాటు కోసం మంత్రి నారా లోకేశ్ భూమి పూజ చేశారు. 5 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీ వల్ల ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అవతరిస్తుందని అన్నారు. ఎల్‌జీ యూనిట్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు.రాష్ట్రాన్ని ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ కేంద్రంగా మార్చేందుకు బాటలు వేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీలో అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్?జీ ఎలక్ట్రానిక్స్ భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎల్?జీ పరిశ్రమ నిర్మాణాలకు శంకుస్థాపన మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నామని లోకేశ్ తెలిపారు. - మిగతా 2 లో

## సీఎం చంద్రబాబు భద్రత

## పటిష్ట చర్యలకు డీజీపీ ఆదేశం




- ఆపరేషన్ సిందూర్ తర్వాత భద్రతా చర్యలపై ఉన్నతస్థాయి సమీక్ష
- సెక్యూరిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు
- సీఎం భద్రతా చర్యలు మరింత పటిష్టంగా ఉండాలని డీజీపీ ఆదేశం
- జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ

## ప్రభుత్వ

# పథకాలకు క్యాచీ పేర్లు

- ప్రభుత్వ పథకాలకు క్యాచీగా ఉండే పేర్లు పెట్టాలని సూచించిన పవన్ కళ్యాణ్
- ఉగ్రమూకలపై దాడికి సిందూర్ పేరు బాగుందని అభిప్రాయపడిన మంత్రివర్గం
- ఉగ్రమూకలకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చిందని కొనియాడారు



పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌ను రాష్ట్ర మంత్రివర్గం స్వాగతించింది. శత్రుదేశానికి, ఉగ్రమూకలకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చిందని కొనియాడింది. ప్రజల్లో ధైర్యం నింపే చర్యలు తీసుకున్నారంటూ ఈ మేర కేంద్ర ప్రభుత్వానికి, భారత సైన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ చేసిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ పథకాలకు క్యాచీగా ఉండే పేర్లు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. భర్తని కళ్లెదుటే చంపి భార్య నుదుటి కుంకుమ చెరిపివేసిన ఘటన ఆధారంగా ఉగ్రమూకలపై దాడికి సిందూర్ పేరు పెట్టడం బాగుందని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహణపై ప్రధాని మోదీకి, భారత సైన్యానికి రాష్ట్ర మంత్రివర్గం కృతజ్ఞతలు తెలిపింది. ప్రజల్లో ధైర్యం నింపేలా కేంద్రం వ్యవహరించిందని - మిగతా 2 లో

# మొదలుపెట్టింది పాకిస్థానే




- మేం స్పందిస్తున్నాం అంతే
- పాక్ ఉగ్ర బుద్ధిపై విక్రమ్ మిస్రీ ఫైర్!
- బలంగా తిప్పికొట్టిన భారత రక్షణ వ్యవస్థ - భారత్ ప్రతిదాడి
- లాహోర్‌లోని రక్షణ వ్యవస్థ నిర్వీర్యం
- వివరాలు వెల్లడించిన విదేశాంగ శాఖ, భారత సైన్యం

పహల్గాం ఉగ్రదాడితో ఏప్రిల్ 22న ఉద్రిక్తతలను పాకిస్తాన్ ఆజ్యం పోయబట్టే- భారత్ ఇంకా స్పందించాల్సి వస్తోందని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. బుధవారం అర్ధరాత్రి డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాకిస్థాన్ యత్నించిందని ఆయన తెలిపారు. పాకిస్థాన్ దాడులను భారత గగనతల రక్షణ వ్యవస్థ బలంగా తిప్పికొట్టిందన్నారు. ఇందుకు ప్రతిగా భారత్ నిర్వహించిన ఆపరేషన్‌లో లాహోర్‌లోని గగనతల రక్షణ వ్యవస్థ నిర్వీర్యం అయిందని ఆయన పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా - మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## ఏపీ లిక్కర్ స్కామ్ - రంగంలోకి ఈడీ




నమోదు చేసిన 21/2024 ఎఫ్ఐఆర్‌కి సంబంధించిన వివరాలివ్వాలని ఈడీ కోరింది.సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ సర్టిఫైడ్ కాపీ ఇవ్వాలని ఈడీ లేఖలో తెలిపింది. ఈ కేసుతో సంబంధం ఉన్నదని ఇప్పటివరకు దర్యాప్తు అధికారులు గుర్తించిన బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలు అందజేయాలని ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ కోరింది. ఇప్పటివరకు ఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు, రిమాండ్ రిపోర్టులు తమకు అందజేయాలని కోరింది. ఈ కేసులో అరెస్ట్ అయిన నిందితులపై అభియోగపత్రం నమోదు చేస్తే వాటి కాపీలను కూడా ఇవ్వాలని పేర్కొంది. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించిన పత్రాలు, సమాచారాన్ని ఇవ్వాలని ఈడీ కోరింది.

## సీఎం చంద్రబాబు భద్రత



ఆపరేషన్ సిందూర్ తరువాత వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణ, వీఐపీల భద్రతపై ఉన్నతాధికారులు హైలెవల్ రివ్యూ చేశారు. ప్రస్తుత పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాతో పాటు ఉన్నతాధికారులు సమీక్షకు హాజరు అయ్యారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సెక్యూరిటీ విషయంలో పటిష్ట చర్యలకు డీజీపీ ఆదేశించారు.మరింత పటిష్టంగా సీఎం చంద్రబాబు భద్రతా చర్యలు ఉండాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ అధికారులకు డీజీపీ తెలిపారు.సెక్యురిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఎక్కడా రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు.భద్రతా చర్యల విషయాన్ని ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మేర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

## భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దు




ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని, ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు ఉండాలని అన్నారు. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడిందని, భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దని పేర్కొన్నారు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు అని తెలిపారు. భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదని హెచ్చరించారు."140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటే. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు ఉండాలి. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడింది. భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు. భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదు.

## పాక్ ఆర్మీ కేంద్రాలపై డ్రోన్ లతో భారత్ దాడి

### గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం ..



ఆపరేషన్ సిందూర్ వన్ ముగిసి 24 గంటలు గడవక ముందే సిందూర్ 2 ఆపరేషన్ కు తెరలేపింది భారత్.. మొదటి ఆపరేషన్ లో ఉగ్రస్థావరాలు ధ్వంసంగా ముందుకు ఆర్మీ ఈసారి తమ టార్గెట్ లను పాక్ లోని ఆర్మీ క్యాంప్ లపై పెట్టింది.. భారత్ లోని 15 నగరాల్లో దాడులకు పాక్ యత్నించింది.. గత అర్ధరాత్రి నుంచి భారత్ పైకి మిసైల్స్‌ను ప్రయోగించింది. అయితే .. భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ వాటిని సమర్ధంగా అడ్డుకుంది. మధ్యలోనే వాటన్నింటిని కూల్చి వేసింది. వాటి శిధిలాలు కొన్ని పాకిస్తాన్‌లో పడగా మరికొన్ని భారత్ సరిహద్దులలో పడ్డాయి. చైనాకు చెందిన బీవీఆర్ మిసైల్స్‌తో జమ్మూ, శ్రీనగర్, అమృత్సర్, పఠాన్ కోట్, బఠిండా, లుథియానా, జలంధర్, చండీగఢ్, అవంతిపుర, భుజ్, ఫలోడి పాటు పలు నగరాలపై దాడులకు పాక్ యత్నించిందని ఆర్మీ వెల్లడించింది. అయితే.. వాటన్నింటికి కూల్చవేశామని తెలిపింది.దీనికి ప్రతిగానే త్రివిధ దళాలు సిందూర్ 2కి రంగంలోకి దిగాయి.. ఇజ్రాయేల్ నుంచి కొనుగోలు చేసిన అత్యాధునిక హరూప్ డ్రోన్ లను రంగంలోకి దించింది.. కరాచీ, లాహోర్, సియోల్ కోట్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేసి పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. లహోర్ లోని పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై చేసిన దాడిలో ఏకంగా అర్మీ గగనతల రక్షణ వ్యవస్థ మొత్తం తుడుచుపెట్టుకుపోయింది. చైనా నుంచి %ను%-9 రక్షణ వ్యవస్థను పాక్ కొనుగోలు చేసింది.. ఈ వ్యవస్థ ఏకంగా రూ.1600 కోట్లు.. మొత్తం భారత్ డ్రోన్ దెబ్బతో సర్వనాశనం అయింది.లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం ధృవీకరించింది.. ఇస్లామాబాద్ మినహా అన్ని ప్రధాన నగరలోని ఆర్మీ బేస్ లపై దాడులు చేసినట్లు భారత్ ప్రకటించింది.. ఒక డ్రోన్ దాడితో రావల్పిండిలోని క్రికెట్ స్టేడియం ధ్వంసమైంది.

## హైడ్రా తొలి పోలీస్ స్టేషన్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి




తెలిపారు. 76 ఏళ్లలో రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించుకున్నామని, మంచి పరిపాలన అందించేందుకే రాజ్యాంగాన్ని అన్నిసార్లు సవరించుకున్నామని, నగరాభివృద్ధి కోసం గత ముఖ్యమంత్రులు ఎన్నో చట్టాలు చేశారని అన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి అప్పటి నిజాం కన్నీరు పెట్టుకున్నారని, కన్నీరు పెట్టుకున్న నిజాం హైదరాబాద్‌కు మళ్లీ అలాంటి పరిస్థితి రావొద్దని భావించారని, గొప్ప ఇంజినీరు మోక్షగుండం విశ్వరయ్యను పిలిపించి హైదరాబాద్‌లో మూసీపై డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారని గుర్తు చేశారు. పాతబస్తీ అంటే వెనుకబడిన ప్రాంతంగా పేరు స్థిరపడిపోయిందని, ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ అని భావించి అభివృద్ధి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు.బెంగళూరులో గత ఏడాది వేసవిలో నీటికరువు వచ్చిందని, చెన్నై, ముంబయి వంటి నగరాల్లో వరదలు వస్తే2, 3 అంతస్థుల భవనాలు మునిగిపోతున్నాయని సీఎం గుర్తు చేశారు. దేశ రాజధాని దిల్లీలో కాలుష్యం పెరిగిపోయి జీవించలేని పరిస్థితి ఏర్పడిందని, మెట్రో పాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు ఉన్నాయని, హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రానీయొద్దని భావించామని అన్నారు.చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే

హైడ్రా అంటే భయం : హైడ్రా అంటే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారని, హైడ్రా అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులు రక్షించేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చిన్న వర్షం వస్తే నగరంలో కాలనీలు మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కాలనీలకు వెళ్లే దారులను పెద్దలు ఆక్రమిస్తున్నారని, కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీల రోడ్లను హైడ్రా రక్షిస్తోందని తెలిపారు. వర్షం వస్తే రోడ్లపై కూలిన చెట్లను హైడ్రా నిమిషాల్లోనే తొలగిస్తోందని, నాలాల ఆక్రమణ వల్లే చెరువుల్లోకి వెళ్లాల్సిన నీరు రోడ్లపై నిలుస్తోందని, లేక్ వ్యూ మోహంతో చెరువుల పక్కన ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకున్నారని, ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌ల నుంచి వ్యర్థాలు, నీటిని చెరువుల్లోకి వదులుతున్నారని తెలిపారు. చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయమని, మూసీని ప్రక్షాళన చేసి నగర వాసులకు మంచి జీవితం ఇవ్వాలని భావించామని అన్నారు.

**కొత్త ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారు :** బీజేపీ ప్రభుత్వం గంగానది, యుమనా నదిని ప్రక్షాళన చేయటం లేదా? నదుల ప్రక్షాళనను బీజేపీ చేస్తే ఒప్పు మేం చేస్తే తప్పా? మోదీ, యోగి చేస్తే గొప్ప తెలంగాణ ప్రజలు చేసుకుంటే తప్పా? మోదీ చేస్తే గొప్ప తెలంగాణ ప్రభుత్వం చేస్తే తప్పా అని సీఎం ప్రశ్నించారు. మూసీలో ఆక్రమణలు తొలగిస్తే రియల్ ఎస్టేట్ పడిపోతుందని దుష్ప్రచారం చేశారని, కంచె గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధి పనులు చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారని, ఐఎంజీ భారత్ అనే సంస్థ చేతిలో ఉన్న 400 ఎకరాల భూములను మేం కాపాడామని తెలిపారు. 400 ఎకరాలు ప్రైవేటు వ్యక్తి చేతిలో ఉంటే గత ప్రభుత్వం పదేళ్లపాటు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం కోర్టులో పోరాడి 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిందని, 400 ఎకరాల్లో కంపెనీలు నిర్మిస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని భావించామని, నగరం అభివృద్ధి కాకుండా, కొత్త ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారని వివరించారు.

**హైడ్రాను మరింత బలోపేతం చేస్తుంది :** హైడ్రా అనేది ప్రత్యేక వ్యవస్థగా అవతరించిందని, హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అధికారాలు ఇచ్చారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనేక అధికారాలు ఒక దగ్గర కేంద్రీకరించడం వల్ల హైడ్రా పని సులభమవుతుందని , బుల్కాపూర్ నాలాకు సంబంధించిన సమస్యను ప్రత్యేక అధికారాలతో హైడ్రా ఒక రోజులోనే పరిష్కరించిందని గుర్తు చేశారు. దుండిగల్?లో రెండు చెరువుల మధ్య ఉన్న నాలా సమస్యను పరిష్కరించి అక్కడి ప్రజలకు ఊరట కల్పించామని సంతోషం వ్యక్తం చేశారు.సీఎం ఆశయాలకు అనుగుణంగా హైడ్రా శరవేగంగా పని చేస్తుందని వెల్లడించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని హైడ్రా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల రక్షణలోనే కాదు విపత్తుల నిర్వహణలోనూ హైడ్రా విశేషంగా కృషి చేస్తోందని స్పష్టం చేశారు. డీఆర్ఎఫ్?లోకి ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలకు స్వల్ప మార్కులతో కోల్పోయిన వారిని తీసుకున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ రావడం హైడ్రాను మరింత బలోపేతం చేస్తుందని, ఆక్రమణ వెనుకున్న సుత్రధారుల పాత్ర కూడా బయటపడుతుందని తెలిపారు.

## ఎల్‌జీ కంపెనీకి లోకేశ్ శంకుస్థాపన




మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఈ కార్యక్రమం ఒక మైలురాయి అన్నారు.రూ.5 వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు: 5 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక, రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మేడ్ ఇన్ ఆంధ్ర నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు తమ జైత్రయాత్ర కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ప్రధానమైనదిగా ఎల్?జీ యూనిట్ నిలుస్తుందన్నారు. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై సీఎం నిబద్ధతకు ఇది అద్దం పడుతోందన్నారు. తాము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని ఆయన తెలిపారు.భారత ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా ఏపీ: స్మార్ట్ ఫ్యాక్టరీ, స్మార్ట్ రాష్ట్రం, స్మార్ట్ దేశ సరికొత్త ప్రయాణం ప్రారంభమైందన్నారు. తాము కేవలం పరిశ్రమల నిర్మించడం లేదని, రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నామన్నారు. ఎల్‌జీ ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను కల్పిస్తుందన్నారు. ఎల్?జీ కీలక భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ రాష్ట్ర పురోగతికి దోహదపడతాయన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చాలనే తమ సంకల్పానికి ఎల్?జీ సంస్థ ఊతమిస్తోందని, శ్రీ సిటీ పారిశ్రామిక అభివృద్ధికి దిక్సూచిగా మారిందన్నారు. ఇలాంటి ప్రాజెక్టులతో తాము రాష్ట్ర భవిష్యత్తును నిర్మించడమే కాకుండా, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నామన్నారు.ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్?కు ధన్యవాదాలు: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఉద్యోగాల కల్పనకు యువత తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎల్?జీ యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఇక్కడ అనుబంధ యూనిట్లతోపాటు ఎల్‌జీ సిటీ నిర్మించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. ఒక ప్రతిష్ఠాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోంది: ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోందన్నారు. శ్రీ సిటీలో 5,800 కోట్లకు పైగా పెట్టుబడి, 2,500పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలతో, ఎల్‌జీ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక కమిటీ కింద 100 శాతం ప్రోత్సాహకాలను పొందిందని వెల్లడించారు. ఇది మన రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు.

## ప్రభుత్వ పథకాలకు క్యాచీ పేర్లు

మొదటిపేజీ తరువాయి

మంత్రులు అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై ధన్యవాదాల తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు దృష్ట్యా విశాఖతో పాటు ఇతర తీర ప్రాంతాల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. అమరావతి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం పలు తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో చర్చించారు.పేదలకు శాశ్వత ఇంటి హక్కు కల్పించేలా: మంగళగిరి నియోజకవర్గంలో నిర్వహించిన మన ఇల్లు - మన లోకేశ్ కార్యక్రమంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. పేదలకు శాశ్వత ఇంటి హక్కు కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఎప్పటి నుంచో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న పేదలకు మంగళగిరి తరహాలో ఆస్తి హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమైన కార్యక్రమాల్లో తలెత్తుతున్న ప్రోటోకాల్ ఇబ్బందులుపై కూడా చర్చించారు.జాగ్రత్తగా చూసుకోవాలి: అధికారిక కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనల్లో సైతం మంత్రులకు తగినంత ప్రోటోకాల్ కల్పించకపోవటంపై అమాత్యుల్లో చర్చ జరిగింది. పోలవరం-బనకచర్ల అనుసంధానంపై మంత్రివర్గంలో సుదీర్ఘ చర్చ జరిగింది. జలహారతి



కార్పొరేషన్ కింద ప్రాజెక్టును ప్రాధాన్యాంశంగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేద్దామని సీఎం మంత్రులకు స్పష్టం చేశారు.

## మొదలుపెట్టింది పాకిస్థానే

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో ఈవివరాలను విక్రమ్ మిస్రీ వెల్లడించారు."పాకిస్తాన్ ప్రస్థానమే అబద్ధాలతో మొదలైంది. అసత్య ప్రచారాలు చేయడం పాకిస్థాన్‌కు అలవాటే. ఆపరేషన్ సిందూర్ అనేది పాక్ దుశ్చర్యకు సమాధానం మాత్రమే. పౌరులను కాపాడుకునే భారత హక్కును ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయి. అనేక దేశాలతో భారత్ సంప్రదింపులు జరుపుతోంది. పహల్గాం దాడిపై బదులిచ్చే హక్కు భారత్‌కు ఉంది" అని ఆయన తేల్చి చెప్పారు. "సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘిస్తోందని పాక్ దుష్ప్రచారం చేస్తోంది. భారత్ 60 ఏళ్లుగా ఆ ఒప్పందాన్ని గౌరవించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాక్ ప్రోత్సహిస్తున్నందుకే ఒప్పందాన్ని రద్దు చేశాం" అని విక్రమ్ మిస్రీ చెప్పారు.

**సరిహద్దుల్లో పాక్ కాల్పులు- 16 మంది పౌరుల మృతి**

"ఆపరేషన్ సిందూర్‌లో పాక్ సామాన్య పౌరులు చనిపోయారనేది అవాస్తవం. ప్రార్థనా స్థలాలపై దాడి చేశామనేది కూడా వాస్తవం కాదు. కొన్ని ప్రార్థనా స్థలాలను పాక్ దుర్వినియోగం చేస్తూ ఉగ్రవాద స్థావరాలుగా మార్చుకుంది. పాకిస్థాన్ మాత్రం సిక్కులు లక్ష్యంగా పూంఛ్ సెక్టార్‌లో గురుద్వారాలపై దాడులు చేస్తోంది. పాకిస్థాన్ బుధవారం రాత్రి గురుద్వారాపై చేసిన దాడుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు. భారత సామాన్య పౌరులపైనా పాకిస్థాన్ సైన్యం దాడులు చేస్తోంది" అని విక్రమ్ మిస్రీ తెలిపారు. "ఎల్ఓసీ వెంట పాకిస్తాన్ కవ్వింపు చర్యలు ఏప్రిల్ 22 నుంచి కొనసాగుతున్నాయి. అక్కడ మోర్టార్లు, భారీ ఆయుధాలతో పాక్ ఆర్మీ కాల్పులు జరుపుతోంది. ఈ దాడుల్లో సరిహద్దు గ్రామాలకు చెందిన 16 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులు ఉన్నారు" అని ఆయన వివరించారు.

**ఐరాసకు ఆధారాలు ఇచ్చాం**

"తమ దేశంలో ఉగ్రవాదులు లేరని పాకిస్థాన్ చెప్పుకుంటోంది. పహల్గాం ఉగ్రదాడికి తామే బాధ్యులమని పాక్‌తో లింకులున్న ది రెసిస్టన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) రెండుసార్లు ప్రకటించింది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తోయిబా ముసుగు సంస్థ. దీనిపై తగిన ఆధారాలను భారత్ ఇప్పటికే ఐరాసకు సమర్పించింది. టీఆర్ఎఫ్ గురించి ఐక్యరాజ్య సమితికి వివరించాం. కేవలం ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని చెప్పాం" అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

**పాక్ దాడికి యత్నించిన ప్రాంతాలివీ**
**- సోఫియా ఖురేషి**

"అర్ధరాత్రి డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాక్ యత్నించింది. అవంతిపొరా, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూథియానా, ఆదంపూర్, బఠిండా, చండీగఢ్, నల్, ఫలౌడి, ఉత్తర్‌లయ్, బుచ్ ప్రాంతాలపైనా ఎటాక్ చేసేందుకు యత్నించింది. కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంఛ్, మెందార్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది" అని భారత ఆర్మీ తరఫున కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.

# "ప్రజలను మోసం చేస్తున్న రాజగోపాల్ రెడ్డి

## మునుగోడులో విరుచుకుపడిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి"



**మునుగోడు, మే 8, తెలంగాణ సేన:** మాయ మాటలతో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని గెలిచిన రాజగోపాల్ రెడ్డి నేడు నియోజకవర్గ అభివృద్ధిని మరిచిపోయి తన స్వలాభం కోసం ప్రజలను మోసం చేస్తున్నారని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం మునుగోడులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నా హయాంలో ప్రారంభించిన క్యాంపు కార్యాలయాన్ని తొలగించడం నిరంకుశత్వం". "మునుగోడు క్యాంపు కార్యాలయాన్ని నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్మించాను. ఇప్పుడు ఆ కార్యాలయంపై నా పేరు ఉన్న శిలాఫలకాన్ని తీసేసి, తన పేరుతో కొత్తదాన్ని పెట్టారు. ఇది సార్వత్రిక ప్రమాణాలకు వ్యతిరేకంగా, పూర్తిగా నిరంకుశంగా చేసిన పని," అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**"గ్రామాల్లో నా హయాంలో వేసిన శిలాఫలకాలను కూడా కూలుస్తున్నారు"**

"బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనుల గుర్తుగా వేసిన శిలాఫలకాలను గ్రామాల్లో తొలగిస్తున్నారు. ఇది రాజకీయ కక్షసాధింపు తప్ప మరేమీ కాదు. ఈ చర్యలు ప్రజలే చూసి తీర్పు చెబుతారు," అని వ్యాఖ్యానించారు.

**"ఇప్పటికైనా బుద్ధి మార్చుకోండి – మా ప్రభుత్వం వచ్చాక బదులు ఖాయం"**

"ప్రభుత్వం తీరును చూస్తుంటే ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా ఎలాంటి నిబద్ధతా లేదు. ఇప్పటికైనా వీళ్ల తీరు మార్చుకోకపోతే, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల తరపున కచ్చితంగా బదులు ఇస్తాం," అన్నారు.

**"వడ్ల కొనుగోలు కేంద్రాలపై శ్రద్ధ లేదు – రైతులే బాధితులు"**

"రైతులు వడ్లు అమ్మేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రాలు సరిగా పనిచేయడం లేదు. ప్రభుత్వం మాత్రం కళ్ళు మూసుకొని కూర్చుంది. రైతులను ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం సిగ్గు చేటు," అన్నారు.

**"ఇళ్లను తొలగించి రోడ్డు పనులు ఆపేసారు – ఇది అభివృద్ధి కాదు నాశనం"**

"మునుగోడులో రోడ్డు విస్తరణ పేరుతో ఇరువైపులా ఇళ్లను కూల్చేశారు. కానీ తర్వాత రోడ్డు పనులు నిలిపివేశారు. ఇది అభివృద్ధి కాదు – ప్రజల జీవితాల మీద గిమ్మత్తు చేయడం," అని అన్నారు.

**"పథకాలు అందకుండా మోసం చేస్తున్నారు – ప్రజలు మోసపోతున్నారు"**

"ప్రభుత్వ పథకాలు కేవలం పేరుకు మాత్రమే. ప్రజలకు అసలు ఆ పథకాలు అందడం లేదు. ప్రచారాలతో మాయ చేసి ప్రజలను మోసం చేస్తున్నారు," అని విమర్శించారు.

**"బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు – ఇది ప్రజాస్వామ్యానికి తూట్లు"**

"మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇది ఒక నిరంకుశ పాలనకు నిదర్శనం. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు ఉండటం సహజం. వాటిని అణచివేయడం అనేది ప్రజా హక్కుల ఉల్లంఘన," అన్నారు.

**"పోలీసులు ప్రభుత్వ ఏజెంట్లలా కాకుండా న్యాయబద్ధంగా వ్యవహరించాలి"**

"పోలీసులు ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకుండా, చట్టాన్ని పాటించే స్థిరస్థాయి వ్యవస్థగా ఉండాలి. వాళ్లు అధికార పార్టీకి కాకుండా ప్రజలకు విధేయులుగా పనిచేయాలి," అని సూచించారు.

**లి"మంత్రి పదవి వస్తది కదా అనుకునే రాజగోపాల్ రెడ్డికి నియోజకవర్గం మీదే శ్రద్ధ లేదు"**

"మంత్రి పదవి వస్తది అనుకున్నప్పటికీ, మునుగోడు ప్రజలకు ఏ సేవా చేయడం లేదు. నియోజకవర్గానికి కనీస నిబద్ధత కూడ లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇది బాధాకరం," అన్నారు.

**"ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి – మన యువతే భవిష్యత్తు"**

"స్థానికంగా ఇంటర్‌లో స్టేట్ ర్యాంకు సాధించిన దుబ్బ విజయ భాస్కర్ గారి కుమారుడిని అభినందిస్తున్నాను. రూ.10,000 ప్రోత్సాహకాన్ని అందజేశాను. ఇటువంటి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి. యువత మన దేశ భవిష్యత్తు," అన్నారు.

**"కమిషన్ల కోసం పరితపించే పాలన ప్రజలకు ఏమివ్వగలదు?"**

"రాజగోపాల్ రెడ్డి అధికారాన్ని కమిషన్ల కోసమే ఉపయోగిస్తున్నారు. అభివృద్ధి కోసం కాదే, తమ స్వప్రయోజనాల కోసమే పని చేస్తున్నారు. ఇది ప్రజలకు మోసం చేయడమే," అని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో పోలగోని సైదులు, పగిళ్ల సతీష్ కుమార్, మందుల సత్యం, ఎడవల్లి సురేష్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవారికి కట్టింస్తాం

## రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**నకిరేకల్ ,తెలంగాణ సేన :** నల్గొండ జిల్లా ,నకిరేకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు.రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇంకా 3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదవారందరికీ 20 లక్షల ఇండ్లను 5 లక్షల రూపాయల వ్యయంతో కట్టించి ఇస్తామన్నారు.భూ సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందని అన్నారు. జూన్ 2 నుండి ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు వచ్చి న్యాయమైన భూ సమస్యలను పరిష్కరించనున్నారని తెలిపారు. భూ బారతిలో పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల సాదా బైనమాల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి హక్కు లు కల్పించనున్నామన్నారు.భూ భారతి చట్టాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దామని, ధరణి కేవలం కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడిందని, భూ భారతిలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ భారతి లో నకిరేకల్ మండలాన్ని పైలెట్ మండలం గా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం పేదవాడి కోరికలన్ని తుంగలో తొక్కి , వారి స్వార్థం కోసం తాపత్రయపడడం తప్ప ఎలాంటి ఉపయోగపడే పని చేయలేదని, 45 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని,తాము అధికారంలోకి వచ్చాక 650 కోట్లు ఖర్చు చేసి తాత్కాలికంగా తాగునీటి ఏర్పాట్లు చేసి తాగు నీటిని అందిస్తున్నామన్నారు. లక్ష పదివేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందని అన్నారు. గడచిన 15 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో వైద్యంపై 11800 కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం సంవత్సరానికి 5650 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. విద్యలో భాగంగా హాస్టల్స్, పాఠశాలలు కట్టించడమే కాకుండా, 58 నియోజకవర్గాలలో 11600 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఒక్కొక్కటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 80% డైట్ చార్జిలను పెంచామని, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్ పీజీ కనెక్షన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పరిమితిని పదిక్షలకు పెంచడం,మహిళలకు ఉచిత బస్సు, ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున సన్న బియ్యం వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్ మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేశారు .అదేవిధంగా మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో ఒకటి భూ భారతి ,మరొకటి ఇందిరమ్మ ఇండ్లు అని,ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా నాలుగు లక్షల ఇరవై మూడు వేల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు ఇస్తున్నారన్నారు. అట్లడుగున ఉన్న పేదవారికి ఇల్లు ఇవ్వాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. రెండవ విడత మొదటి విడత రానివారందరికీ ఇండ్లు వస్తాయని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా కేటాయిస్తున్నామని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి రెండు వందల ఇండ్లకు ఒక గెజిటెడ్ అధికారిని ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిన తర్వాత జాబితా రూపొందించామని, ఆ జాబితాను ఇన్చార్జి మినిస్టర్ ఆమోదంతో లబ్ధిదారులకు ఇస్తున్నామని చెప్పారు. ఇద్దరమ్మ ఇండ్లు అత్యంత పేదవాడికి ఇవ్వడం జరుగుతుందని, నల్గొండ జిల్లాలో 167 మందికి లక్ష రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో మొదటి విడత నిధులు జమ అయ్యాయని, రెండవ విడతన పిల్లర్ల వరకు వచ్చిన వారికి 2 లక్షల రూపాయలు వేయడం జరుగుతుందని, ఇందిరమ్మ బిల్లుల చెల్లింపుల విషయంలో ఎవరు అపోహ పడవద్దు అని ,ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో చాలామంది గ్రామకంఠంలో ఇండ్లు నిర్మించుకొని ఏండ్ల తరబడి నివాసం ఉంటున్నామని దరఖాస్తులు వస్తున్నాయని,వారి సమస్య పరిష్కారానికి ఆ విధంగా వారు వాంగ్మూలం ఇస్తే న్యాయమైన వారికి అనుమతి ఇస్తామని, అలాగే యల్ వన్, ఎల్ టు లో పేర్లు రాలేదని సందేహాలు ఉన్నాయని, వాటన్నింటిని తీరుస్తామని తెలిపారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా కేటాయించాలని, తహసిల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని మంజూరు చేయాలని, గతంలో ఎస్ఎల్ బీసీ కోసం తీసుకోన్న భూముల సమస్యను పరిష్కరించాలని, అలాగే ఇనుపాముల గ్రామంలో ఒకే వ్యక్తిపై 50 నుండి 100 ఎకరాలు లెక్కించడం జరిగిందని, దానిని సరిచేయాలని కోరారు .

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పేదలు ఇండ్లు లేక జాగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ,పేదలకే సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరారు.మరో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వ హయాంలో 20 సూత్రాల పథకాన్ని తీసుకురావడం జరిగిందని ,సీలింగ్ యాక్ట్ ను తీసుకొచ్చి బలహీన వర్గాలకు మేలు చేసిందని అన్నారు.

# మున్సిపాలిటీలకు కొత్తగా 453 మంది ఇంజనీరింగ్ అధికారులు

**బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పోస్టులు మంజూరు చేయలేదు**

**ఇంచార్జ్ అధికారులతోనే ప్రస్తుతం పనులు చేయిస్తున్నాం**

**ఎఇ, డిఇ, ఇఇ, ఎస్ఇ స్థాయి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం**

**అనిరుధ్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం లిఖిత పూర్వక సమాధానం**

**వెల్లడించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.**



**జడ్చర్ల, మే 8 తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలలో ప్రస్తుతం కొత్తగా 453 ఇంజనీరింగ్ అధికారుల నియామకానికి చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు తాను అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.రాష్ట్రం ఏర్పడక ముందు అంటే ఉమ్మడి రాష్ట్రంలో 62 మున్సిపాలిటీలో ఉంటే గత పదేళ్ల కాలంలో వాటి సంఖ్య 152 కు పెరిగిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త మున్సిపాలిటీలనైతే ఏర్పాటు చేసింది గానీ వాటిలో పని చేయడానికి అవసరమైన కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారుల పోస్టులను మాత్రం మంజూరు చేయలేదని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం కూడా ఏర్పాటు చేసిన 42 కొత్త మున్సిపాలిటీలు కమీషనర్లు, ఏఇఇలు, టీపీఓలు లేకుండానే పని చేసాయని చెప్పారు. అయితే అడ్మినిస్ట్రేషన్ చూసుకోవడానికి కమీషనర్లు, మున్సిపాలిటీలకు మంజూరయ్యే అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి ఇంజనీరింగ్ అధికారులు, పట్టణాల ప్రగతికి అవసరమైన అనుమతులు ఇచ్చే టౌన్ ప్లానింగ్ అధికారులు లేకపోతే మున్సిపాలిటీలు ఎలా అభివృద్ధి చెందుతాయని ఆయన ప్రశ్నించారు. ఈ కారణంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం కూడా ఈ కొత్త మున్సిపాలిటీలలో ఇంచార్జీల పాలనతో ఏ మున్సిపాలిటీ కూడా అభివృద్ధి చెందని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది అక్టోబర్ నెలలో ఈ మున్సిపాలిటీలకు అవసరమైన కమీషనర్ పోస్టులను మంజూరు చేసి వాటికి సంబంధించిన నియామకపు ప్రక్రియ చేపట్టిందని, కమీషనర్లతో పాటుగా టౌన్ ప్లానింగ్ అధికారుల అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం 165 మంది టౌన్ ప్లానింగ్ అధికారులను నియమించడం జరిగిందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి అవసరమైన ఎఇఇ, డిఇఇ లాంటి ఇంజనీరింగ్ అధికారుల పోస్టులను కూడా మంజూరు చేయలేదని అనిరుధ్ రెడ్డి వివరించారు. 2009 లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పుడున్న 62 మున్సిపాలిటీల సంఖ్యకు అనుగుణంగా మంజూరు చేసిన ఇంజనీరింగ్ పోస్టులతోనే ఇప్పటి వరకూ నెట్టుకొస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగిన పదేళ్ల కాలంలో ఇంజనీరింగ్ పోస్టులను మంజూరు చేయలేదని చెప్పారు. ఉదాహరణకు చెప్పాలంటే లక్ష మంది జనాభా కలిగిన జడ్చర్ల మున్సిపాలిటీలో పాత నిబంధనల ప్రకారంగా అయితే ఒక డిఇ, ఇద్దరు ఏఇఇలు ఉండాలని, కొత్త రూల్స్ ప్రకారంగా అయితే ఒక ఇఇ కూడా ఉండాలని, కానీ ఈరోజు వరకూ కూడా జడ్చర్ల మున్సిపాలిటీలో ఒక్క రెగ్యులర్ ఏఇఇ కూడా లేరని తెలిపారు. ఏఇఇలు, డిఇఇ లు లేకుండా అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. ప్రస్తుతం ఒక్కో ఏఇఇ 6 మున్సిపాలిటీలకు ఇంచార్జీలుగా పని చేస్తున్నారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 21 మున్సిపాలిటీలు ఉంటే ఆ 21 మున్సిపాలిటీలకు కలిపి ఇద్దరు డిఇఇ లే ఉన్నారని, అలాగే 21 మున్సిపాలిటీలకు కలిపి కేవలం ఒకే ఒక్క ఇఇ ఉన్నారని వెల్లడించారు. ఒక ఇఇ 21 మున్సిపాలిటీల్లో జరిగే పనులను పర్యవేక్షించడం సాధ్యమౌతుందా? అని వాపోయారు. అలాగే ఇక రాష్ట్రం విషయానికొస్తే 5 ఉమ్మడి జిల్లాలకు కలిపి ఒక ఎస్ఇ ఉన్నారని, ప్రస్తుతం సౌత్ కు ఒకరు, నార్త్ కు ఒకరు చొప్పున రాష్ట్రంలో కేవలం 2 ఎస్ఇ లు మాత్రమే పబ్లిక్ హెల్త్ లో పని చేస్తున్నారని వివరించారు. ఇక ఎస్ఇ తర్వాత సిఇ పోస్టులు మంజూరు కాలేదని, ఒక ఇ.ఎన్.సీ. మాత్రం ఇంచార్జ్ గా పని చేస్తున్నారని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ నేపథ్యంలోనే తాను అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం లిఖిత పూర్వక సమాధానం ఇస్తూ, కొత్తగా ఏర్పాటు చేసిన పురపాలికల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంజనీరింగ్ పోస్టులను మంజూరు చేయని మాట వాస్తవమేనని చెప్పిందన్నారు. అలాగే ఏఇఇ, డిఇఇ, ఇఇ, ఎస్ఇ స్థాయిల్లో 453 ఇంజనీరింగ్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసి మున్సిపాలిటీల అభివృద్ధికి దోహదపడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భారత ఆర్మీ విజయంపై అభినందనలు: కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి




**మునుగోడు, మే 8, తెలంగాణ సేన:** పహాల్గంలో జరిగిన దాడులకు ప్రతీకారంగా భారత ఆర్మీ జరిపిన సింధూర్ ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల భారత ఆర్మీకి మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. గురువారం మునుగోడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింధూర్ ఆపరేషన్ పై స్పందిస్తూ, "భారత ఆర్మీ మరోసారి తమ శౌర్యాన్ని చాటింది. పాకిస్తాన్ గుండెల్లో వణుకు పుట్టించిన ఈ ఆపరేషన్ భారత రక్షణ వ్యవస్థ శక్తిని ప్రపంచానికి చూపించింది" అని అన్నారు.అలాగే ఈ చర్యకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న స్పష్టమైన మరియు ధైర్యవంతమైన నిర్ణయాలను ఆయన ప్రశంసించారు. "దేశ భద్రతపై రాజీ పడకుండా ముందుకు వెళ్లిన ప్రభుత్వం అభినందనీయమైన పనిని చేసింది" అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ దేశ ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు. "ఇది మనం అంతర్యుద్ధాలు మరిచి, దేశం కోసం ఒకే గొంతుతో నిలవాల్సిన సమయం" అని అన్నారు. విలేకరుల సమావేశంలో మందుల సత్యం, పగిళ్ల సతీష్, ఎడవల్లి సురేష్, ఆకుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇల్లు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 8 :** కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పిన వారికె ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ, అర్హులకు అన్యాయం చేస్తున్నారని ,బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.గురువారం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ కు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికీ గృహాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతిలో తీయడం జరిగింది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ సభ్యులు అని కాంగ్రెస్ కార్యకర్తలను పెట్టి, వారు నిర్ణయించిన పేర్లనే ఫైనల్ చేయడం జరుగుతుంది ఆ విధంగా చేస్తే సామాన్య ప్రజలు నష్టపోవడం జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. చేసుకున్న దరఖాస్తుల పై పూర్తిస్థాయిలో విచారణ చేసి చేసి అర్హుల అందరికీ ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు గత ప్రభుత్వంలో ప్రతినెలవారీగా జీతాలు అందేవి కానీ ఈ ప్రభుత్వంలో గత రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదు కావున వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని, జీతాలతో పాటు గత ప్రభుత్వంలో మూడు నెలలకు ఒకసారి సబ్బులు, గ్లౌజులు వారికి ఉపయోగపడే వస్తువులను ఇచ్చేది ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేద వెంటనే ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ పరిధిలోని కాలువల సర్వే నివేదిక సిద్ధం చేయండి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 8 :** హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న 242 కాలువలకు సంబంధించినా సర్వే చేసి నివేదిక సిద్ధం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్ డీఈలు , ఏ ఈ లు, సర్వేయర్ లతో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 242 సంబంధించిన కాలువలు, చెరువుల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించి సర్వే చేసి ప్రైమరీ నోటిఫికేషన్ , ఫైనల్ నోటిఫికేషన్ నివేదిక సిద్ధం చేసి సంబంధిత పై స్థాయి అధికారులకు నివేదికను సమర్పించాలని అన్నారు.సమావేశంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఇరిగేషన్ నరసింహ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ మైక్రో గ్రిడ్ స్మార్ట్ గ్రిడ్ విశిష్టత ఏఐ వినియోగం విశదీకరణ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 8 :** సోలార్ పవర్ మైక్రో గ్రిడ్ స్మార్ట్ గ్రిడ్ విశిష్టతలను వాటిలో తీయించడానికి గల అవకాశాలను బిఎస్ఎన్ఎల్ ప్రొఫెసర్ టి రమేష్ చారి విశద పరిచారు. గురువారం కీసర మండలం బోగారం హోలీ మేరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల యందు బి.ఆర్.ఎన్.ఎస్. స్పాన్సర్ చేసిన "ఎఐ ఎంపవర్డ్ సస్టైనబుల్ ఎనర్జీ ఇంటిగ్రేషన్ అండ్ ట్రాన్స్ఫర్మేషన్ టు ప్రొవైడ్ గ్రీన్ ఎనర్జీ ఫర్ నెక్స్ట్ జనరేషన్" అనే రెండు రోజుల జాతీయ సెమినార్ ప్రారంభమైనది. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమానికి బిఎస్ఎన్ఎల్ ఆచార్యులు టి.రమేష్ చారి హాజరై సోలార్ పావర్, మైక్రోగ్రిడ్, స్మార్ట్ –గ్రిడ్, విశిష్టతలను , వాటిలో ఎ.ఐ. వినియోగించడానికి గల అవకాశాలను విశదీకరించారు. మైక్రోగ్రిడ్ అనుసంధానం ఆవశ్యకతను, సమస్యలు, పరిష్కారాలను పి.వి.వి.రామారావ్(ఎమ్.వి.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ) వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మెన్ డాక్టర్ అరిమండా సిద్ధార్థ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె. బి.వి. సుబ్రమణ్యం, కన్వీనర్ ప్రొఫెసర్ ఎమ్. శర్వణన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.. రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే రామారావు పటేల్






**ముధోల్:మే 08:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్: రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సూచించారు. ముధోల్ మండలంలోని వెంకటపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిదాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ విశ్వవిద్యాలయం దశ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించడం ఒక మంచి అరుదైన కార్యక్రమన్నారు. అధునాతన వ్యవసాయంపై అవగాహన కల్పించి చైతన్యవంతుల చేయడం ద్వారా రైతులు పంటలో మంచి దిగుబడి సాదిస్తారన్నారు. శాస్త్రవేత్తలు సలహాలు, సూచనల మేరకు రసాయనిక ఎరువులను, పురుగుల మందులను తగ్గించి పంట పండించడం రైతులకు ఎంతో లాభదాయకమని చెప్పారు. అవసరం మేరకు మాత్రమే రసాయన ఎరువులను వాడాలన్నారు. పంటభూమి కలుషితం కాకుండా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. అంతకుముందు గ్రామపంచాయతీ కార్యాలయం ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం ముధోల్ ఏరువాక కేంద్రం అధిపతి ప్రధాన శాస్త్రవేత్త ఈ . నర్సయ్య, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్ డైరెక్టర్ రామ్ నాథ్, శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, కార్తీక్ ఏవో రచన,ఏఈఓ సందేశ్, నాయకులు నర్స గౌడ్, తాటివార్ రమేష్,సురేందర్ రెడ్డి,రైతులు తదితరులున్నారు.


# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!

















సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్యాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

### ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట

వ ం ం ం ద ం క ం

జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వ్మాయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

### నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'

'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

### సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

### అక్షయ మూర్తి

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

### ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్
### జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ూ% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ూ% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

### తేజోమయం ఆదిత్య హృదయం


శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది

**సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః**
**ఏష దేవాసురగణాంల్లోకాన్ పాతి గభస్తిభిః**

సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్ములను కలిగించువాడు. రశ్మి%ూ% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్మిల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ూ% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.

# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

**కొబ్బరి నీరు..**

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

**చెరకు రసం..**

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

**పోషకాల్లో ఏది బెస్ట్..?**

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

**ఎవరికి ఏది సరిపోతుంది?**

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు







అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.

**1 / 5**

ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.

**2 / 5**

నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.

**3 / 5**

అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.

**4 / 5**

అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

**1 / 5**

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

**2 / 5**

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

**3 / 5**

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

**4 / 5**

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.

**1 / 6**

గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.

**2 / 6**

డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.

**3 / 6**

మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.

**4 / 6**

ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.

**5 / 6**

ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..

**ఈ వివరాలను తెలుసుకోండి..**

వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

**వెల్లుల్లి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..**

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# డీమార్ట్ టాప్ ఆ తర్వాత జొమాటో, స్విగ్గీ

స్వయంకృషితో ఎదిగిన దేశీయ కంపెనీల జాబితా ప్రకటించిన హురున్




రాధాకిషన్ దమానీ నేతృత్వంలోని సూపర్‌మార్కెట్ బ్రాండ్ డీమార్ట్.. దేశంలోనే స్వయంకృషితో ఎదిగిన సంస్థల్లో అత్యంత విలువైనదని బుధవారం విడుదలైన జాబితాలో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ ప్రైవేట్, హురున్ ఇండియా పేర్కొన్నాయి. సెల్ఫ్-మేడ్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా 2000వ సంవత్సరం తర్వాత ఏర్పడ్డ 200 కంపెనీలతో ఓ లిస్ట్‌ను ఐడీఎఫ్‌సీ ఫస్ట్, హురున్ తయారు చేశాయి. ఇందులో రూ.3.42 లక్షల కోట్ల విలువతో డీమార్ట్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది డీమార్ట్ యాజమాన్య సంస్థ అవెన్యూ సూపర్‌మార్కెట్స్ విలువ 44 శాతం పుంజుకున్నట్టు తెలిపింది. ఇక డీమార్ట్ తర్వాత ఫుడ్ డెలివరీ యాప్స్ జొమాటో, స్విగ్గీ ఉన్నాయి.

# ఎస్బీఐ ఎండీగా రామమోహన్ రావు




దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) మేనేజింగ్ డైరెక్టర్‌గా రామమోహన్‌రావు అమర నియమితులయ్యారు. గుంటూరు జిల్లాకు చెందిన రామ మోహన్ రావు.. ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగనున్నారు. ఇప్పటికే బ్యాంక్ డిప్యూటీ ఎండీగా విధులు నిర్వహిస్తున్న రావుకు పదొన్నతి లభించినట్లు అయింది. గతంలో ఎండీగా విధులు నిర్వహించిన సీఎస్ శెట్టి చైర్మన్‌గా పదొన్నతి పొందడంతో ఈ పోస్ట్ ఖాళీ అయింది. దీంతో శెట్టి స్థానంలో కొత్తగా రామ మోహన్ రావు ఎంపికచేసింది బ్యాంక్ బోర్డు.

# రూపాయి బేజారు

మరో మూడు పైసలు కోల్పోయి 84.94కి పడిపోయిన విలువ



రూపాయికి మరిన్ని చిల్లులు పడ్డాయి. రోజుకొక కనిష్ఠ స్థాయికి జారుకుంటున్న విలువ బుధవారం చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడం, వడ్డీరేట్ల తగ్గింపుపై అమెరికా ఫెడరల్ రిజర్వు తీసుకునే నిర్ణయం కోసం ట్రేడర్లు వేచి చూసే దోరణిలో ఉండటంతో కరెన్సీ మరింత పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 3 పైసలు పతనం చెంది చారిత్రక కనిష్ఠ స్థాయి 84.94కు జారుకున్నది. దిగుమతిదారులు, విదేశీ బ్యాంకుల నుంచి డాలర్‌కు అనూహ్యంగా మద్దతు లభించడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా తమ నిధులను తరలించుకుపోవడం మార్కెట్లో మదుపరుల సెంటిమెంట్‌ను నిరాశపరిచింది. 84.92 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 84.95 కనిష్ఠ స్థాయికి జారుకున్నది. చివరకు మూడు పైసలు నష్టపోయి 84.94 వద్ద ముగిసింది. మంగళవారం కూడా కరెన్సీ 84.91కి పడిపోయిన విషయం తెలిసిందే. దేశీయ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ఉండటం, రెండో త్రైమాసికంలో భారత వృద్ధిరేటు మందగించడంతో రూపాయిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని మిరాయ్ అసెట్ షేర్‌ఖాన్ రీసర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరీ తెలిపారు. డాలర్ మరింత బలోపేతంకావడం, ఎఫ్ఐఐలు భారీగా నిధులను ఉపసంహరించుకోవడం కూడా పతనానికి ఆజ్యంపోసిందన్నారు. అమెరికా కరెంట్ ఖాతా లోటు, గృహాల విక్రయాల డాటా విడుదలకానుండటం మదుపరులు వేచిచూసే దోరణి అవలంభిస్తున్నట్లు చెప్పారు. ఇలాగే కొనసాగితే త్వరలో రూపాయి 85.20 స్థాయికి పడిపోయే ప్రమాదం ఉన్నదని ఆయన హెచ్చరించారు. రూపాయి భారీగా పతనంకావడంతో దిగుమతులకోసం భారీగా నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. ఇప్పటికే దిగుమతులు కోసం అధికంగా నిధులు వెచ్చిస్తున్న కేంద్రానికి రూపాయి గుదిబండగా మారింది.

## పసిడి కొనుగోలుదారులకు బిగ్

# రిలీఫ్ తులం ధర ఎంత పలుకుతుందంటే



పసిడి ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. దేశవ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టగా.. వెండి ధర స్వల్పంగా పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర నిలకడగా కొనసాగుతున్నది. ఈ క్రమంలో దేశీయ మార్కెట్‌లో పుత్తడి ధర పతనమైంది. దేశ రాజధాని ఢిల్లీలో పది గ్రాముల బంగారంపై రూ.200 తగ్గి తులానికి రూ.79,100కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. గత మూడురోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం బుధవారం రూ.500 పెరిగి.. కిలో ధర రూ.92వేలకు ఎగిసింది. ప్రస్తుతం బంగారం విషయంలో పెట్టుబడిదారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయాన్ని ప్రకటించనున్నది. అయితే, ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు బంగారంపై పెట్టుబడుల విషయంలో అప్రమత్తం వ్యవహరిస్తున్నారు. ఎంసీఎక్స్‌లో గోల్డ్ రేటు రూ.74 పెరిగి.. పది గ్రాముల ధర రూ.76,945కి చేరుకుంది. ఫెడ్ రిజర్వ్ నిర్ణయంపై బంగారం ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇక వెండి ధర ఎంసీఎక్స్‌లో కిలోకు రూ.90,830కి చేరింది. ఆసియా ట్రేడింగ్ సెషన్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్ 0.08శాతం పెరిగి ఔన్స్‌కు 2,664.10 డాలర్లకు చేరుకుంది. యూఎస్ రిటైల్ సేల్స్ ఊహించినదాని కంటే మెరుగ్గా ఉన్న నేపథ్యంలో బంగారం ధరలు తగ్గాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్‌లో వెండి ఔన్స్‌కు 30.92 డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నది. ఇక దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.77,840 పలుకుతున్నది. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.77,840 వద్ద కొనసాగుతున్నది. హైదరాబాద్‌లో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.77,840 పలుకుతున్నది.

# కుర్ర షేర్లు కుమ్మేశాయ్ మదుపరులకు లాభాల పంట

స్టాక్ మార్కెట్‌లో సాయి లైఫ్, మొబీక్విక్, విశాల్ మెగా మార్ట్ ఎంట్రీ అదుర్స్

తొలిరోజునే 90 శాతం వరకు పెరిగిన షేర్ల విలువ



పబ్లిక్ ఇష్యూకు వచ్చిన ఆయా సంస్థలు.. బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో తమ షేర్లను నమోదు చేశాయి. దీంతో వీటికి మదుపరుల నుంచి విశేష స్పందన లభించింది. నిజానికి అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీలు భారీగా నష్టపోయినా.. ఈ కంపెనీల షేర్లు మాత్రం ఆకర్షణీయ లాభాలను అందుకోవడం గమనార్హం. కాగా, హైదరాబాద్ ఆధారిత సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్, గురుగ్రామ్‌కు చెందిన మొబీక్విక్ సిస్టమ్స్ లిమిటెడ్, విశాల్ మెగా మార్ట్ లిమిటెడ్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయ్యాయి. తొలిరోజున సాయి లైఫ్ 39 శాతానికిపైగా, మొబీక్విక్ 90 శాతం వరకు, విశాల్ మెగా మార్ట్ 43 శాతానికిపైగా లాభపడ్డాయి. సాయి లైఫ్ షేర్లు బీఎస్ఈలో 43.54 లక్షలు, ఎన్ఎస్ఈలో 466.59 లక్షల మేర చేతులు మారాయి. అలాగే మొబీక్విక్ షేర్లు బీఎస్ఈలో 26.03 లక్షలు, ఎన్ఎస్ఈలో 295.75 లక్షల మేర ఎక్స్ఛేంజ్ అయ్యాయి. ఇక విశాల్ మెగా మార్ట్ షేర్లు బీఎస్ఈలో 795.19 లక్షలు, ఎన్ఎస్ఈలో 7,287.32 లక్షల మేరకు ట్రేడ్ అవడం జరిగింది. ఉదయం స్టాక్ మార్కెట్లు మొదలైన దగ్గర్నుంచే ఈ మూడు కంపెనీల షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు ఎగబడ్డారు. స్టాక్ మార్కెట్‌లో ఓవరాల్ ట్రెండ్‌తో సంబంధం లేకుండా చివరిదాకా ఆ జోష్ పెరుగుతూపోవడంతో ఈ సంస్థలకు లిస్టింగ్ డే గుర్తుండిపోయేలా నిలిచింది. రూ.3,043 కోట్లతో ఔషధ రంగానికి చెందిన సాయి లైఫ్ ఐపీవో, రూ.572 కోట్లతో డిజిటల్ పేమెంట్స్ రంగానికి చెందిన మొబీక్విక్ ఐపీవో, రూ.8,000 కోట్లతో రిటైల్ రంగానికి చెందిన విశాల్ మెగా మార్ట్ ఐపీవోలు వచ్చాయి. ఇదిలావుంటే గురువారం మరో 5 సంస్థలు స్టాక్ మార్కెట్లలో నమోదు కానున్నాయి. డీఏఎం క్యాపిటల్, ట్రాన్స్‌రైల్ లైటింగ్, సనాథన్ టెక్స్‌టైల్స్, కాంకర్డ్ ఎన్విరో సిస్టమ్స్, మమతా మెషినరీ కంపెనీలు రాబోతున్నాయి. దీంతో ఈ నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగైన కంపెనీల సంఖ్య 9కి చేరనున్నది. ఈ నెల 6న సురక్ష డయాగ్నోస్టిక్ ఎంట్రీ ఇచ్చిన సంగతి విదితమే. దీని ఐపీవో పరిమాణం రూ.846.25 కోట్లు.

**నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు...**

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా నష్టాలకే పరిమితమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 502.25 పాయింట్లు లేదా 0.62 శాతం క్షీణించి 80,182.20 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 634.38 పాయింట్లు పతనమైంది. ఇక ఎన్ఎస్ఈ నిఫ్టీ 137.15 పాయింట్లు లేదా 0.56 శాతం దిగజారి 24,198.85 వద్ద నిలిచింది. సోమ, మంగళవారాల్లోనూ సూచీలు నిరాశపర్చిన విషయం తెలిసిందే. ద్రవ్యసమీక్షలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను పెంచబోతున్నదన్న అంచనాల మధ్య మదుపరులు కొనుగోళ్లకు దూరమయ్యారు. మరోవైపు విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి అదేపనిగా తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటుండటం, డాలర్‌తో పోల్చితే అంతకంతకూ బలహీనపడుతున్న రూపాయి కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. కాగా, సెన్సెక్స్‌లో టాటా మోటర్స్, పవర్ గ్రిడ్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.76 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.61 శాతం పడిపోయాయి. రంగాలవారీగా యుటిలిటీస్, పవర్, క్యాపిటల్ గూడ్స్, మెటల్, ఇండస్ట్రియల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు 2.06 శాతం నుంచి 1.20 శాతం వరకు నష్టపోయాయి.

**సంఘీకి అదానీ దెబ్బ...**

అంబుజా సిమెంట్స్‌లో సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా సిమెంట్స్‌ను విలీనం చేస్తామన్న అదానీ గ్రూప్ ప్రకటన సంఘీ ఇండస్ట్రీస్ మదుపరులకు ఎంతమాత్రం రుచించలేదు. ఈ క్రమంలోనే బుధవారం ట్రేడింగ్‌లో సంఘీ ఇండస్ట్రీస్ షేర్ విలువ 52 వారాల కనిష్ఠాన్ని తాకింది. బీఎస్ఈలో 11.91 శాతం కోల్పోయి రూ.67.76 వద్ద, ఎన్ఎస్ఈలో 11.83 శాతం క్షీణించి రూ.67.80 వద్ద స్థిరపడ్డాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ ఇండస్ట్రీస్‌ను, ఈ ఏడాది ఆగస్టులో పెన్నా సిమెంట్స్‌ను అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్ హస్తగతం చేసుకున్నది విదితమే.

# ఇది ఎకో షో!!









మనిషి వినూత్న ఆలోచనలు ఒకవైపు.. అత్యాధునిక టెక్నాలజీ మరో వైపు. ఇంకేముందీ.. ఆవిష్కరణలకు అంతేలేదు. ప్రతి చిన్న అవసరానికీ ఓ యంత్రాన్ని తయారు చేసేస్తున్నాడు. కావాలంటే ఈ డివైజ్‌ని చూడండి. దీని పేరు అమెజాన్ ఏకో షో 21. ఇదో కొత్త స్మార్ట్ డిస్‌ప్లే. చూడ్డానికి కంప్యూటర్ మానిటర్‌లా ఉందని అనుకోవద్దు. ఇది అమెజాన్ సంస్థ రూపొందించిన ప్రత్యేక డిస్‌ప్లే డివైజ్. ఇంట్లో పలు అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని దీన్ని తీర్చిద్దారు. ఇదేం చేస్తుంటే.. మీకు ఎంటర్‌టైన్మెంట్ కావాలంటే.. టీవీలా మారిపోతుంది. ఇంటికి రక్షణ కల్పించే వెబ్ కెమెరాలా పని చేస్తుంది. వీడియోలు షూట్ చేసే వీడియో కెమెరాలా రూపుదాలుస్తుంది. ఇంకా చెప్పాలంటే.. ఆఫీస్ కాన్ఫరెన్స్ కాల్స్ మాట్లాడే ప్రొఫెషనల్ డివైజ్‌లానూ పని చేస్తుంది. ఈ పరికరం తాకే తెర పరిమాణం 21 అంగుళాలు. ఇంటి నిర్వహణను మరింత సులభతరం చేస్తుంది. దీంట్లోని 13 మెగాపిక్సెల్ వైడ్ యాంగిల్ కెమెరాతో గది మొత్తాన్ని చిత్రీకరించొచ్చు. వీడియో కాల్స్ కోసం మెరుగైన ఫ్రేమింగ్‌ను అందిస్తుంది. 65% ఎక్కువ జూమ్, డబుల్ ఫీల్డ్ ఆఫ్ వ్యూతో.. మీరు కిచెన్‌లో కదులుతున్నప్పుడు కూడా ఎప్పుడూ ఫ్రేమ్‌లోనే ఉంటారు. అంతేకాదు.. ఆధునిక వైఫై సపోర్ట్‌తో వీడియోలను వేగంగా స్ట్రీమింగ్ చేయొచ్చు. డబుల్ బాస్‌తో ఆడియో నాణ్యత అదుర్స్!

ధర: రూ.42,000

**ఐక్యూ పెంచుకుని కొత్తగా..!!**

మొబైల్ తయారీ రంగంలో తనదైన ముద్ర వేసింది వివో. ఇప్పుడు మరో ఉప బ్రాండ్ 'ఐక్యూఓఓ' పేరుతో మార్కెట్‌లో సందడి చేస్తున్నది. ఈ నేపథ్యంలోనే కొత్త స్మార్ట్‌ఫోన్ 13ని భారతదేశంలో విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ ఫోన్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 13 తెర పరిమాణం 6.82-అంగుళాలు. డిస్‌ప్లే. 50% ట్రిపుల్ కెమెరా సిస్టమ్ ఉంది. ఫోన్ వెనక భాగంలో 50% 921 ప్రాథమిక సెన్సర్, 50% అల్ట్రా వైడ్ లెన్స్.. అలాగే, 50% టెలిఫోటో లెన్స్ ఉన్నాయి. దీంట్లో మరో ప్రత్యేకత ఏంటంటే.. ఫోన్ ప్రైమరీ కెమెరాల చుట్టూ 'లైట్ ఫ్లాష్' ని ఏర్పాటు చేశారు. కాల్స్, మెసేజ్‌లు వస్తే.. ఈ లైట్ ఆటోమాటిక్‌గా ఫ్లాష్ అవుతుంది. చార్జింగ్ స్టేటస్‌ని కూడా ఫ్లాష్ లైట్‌లో చూడొచ్చు. బ్యాటరీ సామర్థ్యం 6,000%. 120% ఫాస్ట్ చార్జింగ్‌తో చార్జ్ చేయొచ్చు. 69 రేటింగ్ నీళ్లు, దుమ్ముధూళి నుంచి రక్షణ కల్పిస్తుంది. %ఊూూ% 13 ఆండ్రాయిడ్ 15 ఆధారిత 15పై పనిచేస్తుంది.

ధర : రూ. 55,000

**విలువైన వాటి కోసం..**


ఇంట్లో విలువైన వస్తువులకు తగిన రక్షణ గురించి ఆలోచిస్తుంటాం. ప్రత్యేక లాకర్లను తయారు చేయించుకుంటాం. వాటికి మరింత అదనపు రక్షణ వలయాన్ని పెట్టుకోవాలనుకుంటే.. యేల్ సంస్థ తయారు చేసిన ని అమర్చుకుంటే సరి. మీ వార్డ్‌రోబ్ లేదా కేబినెట్‌లకు ఈ లాక్‌ని సులభంగా అమర్చవచ్చు. దీన్ని ఒక్కసారి ఇన్‌స్టాల్ చేసుకున్నాక.. మీ ఫింగర్ ప్రింట్ లేనిదే.. ఈ సరుగుని తెరవలేరు. ఇది మూడు రంగుల్లో అందుబాటులో ఉంది. ఇంట్లో ఇతర కుటుంబ సభ్యుల ఫింగర్ ప్రింట్స్‌ను కూడా జత చేయొచ్చు. మొత్తం 10 మంది యూజర్ల ప్రింట్స్‌ని తీసుకుంటుందిది. ఏదైనా అత్యవసర సందర్భాల్లో యూఎస్‌బీ పోర్ట్‌తోనూ అన్‌లాక్ చేయొచ్చు.

ధర: రూ.2,199

**మినీ ధరతో.. మ్యాగ్జిమమ్!**


టెక్నాలజీ ప్రియుల్లో బ్రాండ్‌బాబులు చాలామందే ఉంటారు. వారిలో ఎక్కువశాతం మంది 'యాపిల్' చేతబుచ్చుకుని తిరిగేవారే. డెస్క్‌టాప్ యూజర్లదీ అదే రూటు. మినీ మ్యాక్‌లను జేబులో పెట్టుకుని వెళ్లిపోతుంటారు. మరైతే, మీరు కూడా ఇదే బ్రాండ్‌బాబుల జాబితాలో చేరొచ్చు. 'అబ్బే.. మాదంత బడ్జెట్ కాదబ్బా..!!' అని అనుకోనక్కర్లేదు. ఎందుకంటే యాపిల్ మ్యాక్ మినీ ధర కాస్త తగ్గింది. ఓ హైఎండ్ ల్యాపీ ధరలోనే మధ్య తరగతి యూజర్లకూ దగ్గరవుతున్నది. తక్కువ పరిమాణంతో డెస్క్‌టాప్ అవసరాల్ని తీర్చేలా రూపొందించారు. ఇది 5ఐ5 అంగుళాల పరిమాణంలో ఉండటం వల్ల ఇంట్లో ఎక్కడైనా సులభంగా ఉంచుకోవచ్చు. చిప్‌లు ఉన్నాయి. ఇవి ఇంటెల్, ఏఎండీ చిప్‌ల కంటే వేగంగా పని చేస్తాయి. రోజువారీ పనులు నిర్వహించడంలోనే కాకుండా, కోడ్ కంపైలింగ్, వీడియో ఎడిటింగ్ వంటి కష్టమైన పనులను కూడా సులభంగా చేసుకోవచ్చు. వంటి అనేక అప్లికేషన్లు బాక్స్‌లోనే అందుబాటులో ఉంటాయి. ప్రాథమిక మోడల్ ధర రూ. 59,900గా ఉంది. కానీ విద్యార్థులు దీనిని రూ. 49,900కే కొనుగోలు చేయవచ్చు.

# రిక్రూట్‌మెంట్ నిలిపేసిన టెక్ కంపెనీ ఇక ఏఐపైనే ఆధారం



బై నౌ పే లేటర్ సేవలకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ క్లార్నా నూతన రిక్రూట్‌మెంట్‌లను నిలిపేసిందని. ఇటీవలే ఆ కంపెనీ సీఈఓ సెబాస్టియన్ సిమియాట్‌కోవ్స్కీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఇప్పుడు సాంప్రదాయకంగా మానవ ఉద్యోగులు నిర్వహించే దాదాపు అన్ని పనులను చేస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఓ చానల్ నిర్వహించిన ఇంటర్వ్యూలో, సిమియాట్‌కోవ్స్కీ ఏఐ కంపెనీలో అనేక పాత్రలను నిర్వహించగలిగే స్థాయికి ఎదిగిందని సూచించారు. ఒక సంవత్సరం క్రితం నుంచే క్లార్నా కొత్త సిబ్బందిని నియమించుకోవడం ఆపివేసిందని దాని వల్ల శ్రామికశక్తి క్రమంగా తగ్గిందని సిమియాట్‌కోవ్స్కీ వెల్లడించారు. గతంలో 4,500 మంది ఉద్యోగులు ఉన్న కంపెనీ ఇప్పుడు 3,500 మందిని కలిగి ఉంది. సాంకేతిక సంస్థల్లో సాధారణంగా వార్షిక అట్రిషన్ రేటు కారణంగా 20 శాతం రీప్లేస్‌మెంట్‌లు ఉంటాయి. అయితే ఆ స్థానాలను భర్తీ చేసుకోకుండా క్లార్నా వర్క్‌ఫోర్స్‌ను కుదించడాన్ని ఎంచుకుంది. ముఖ్యంగా ఆటోమేషన్ కోసం ఏఐను వినియోగిస్తున్నారు. ఈ మార్పు ఉన్నప్పటికీ ప్రస్తుత ఉద్యోగుల జీతాలు ప్రతికూలంగా ప్రభావితం కాకూడదని సిమియాట్కోవ్స్కీ సూచించారు. వాస్తవానికి తక్కువ మంది సిబ్బంది కారణంగా క్లార్నాకు సంబంధించిన మొత్తం జీతం ఖర్చులు తగ్గుతున్నందున మిగిలి ఉన్న వారికి భారీగా జీతం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం గురించి ప్రపంచవ్యాప్త చర్చలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఇంటర్వ్యూ వైరల్ అయ్యింది. మెకిన్సే కంపెనీ 2023 నివేదిక ప్రకారం ఏఐ అభివృద్ధి చెందుతూనే ఉందని, ముఖ్యంగా 2030 నాటికి మిలియన్ల మంది కార్మికులు కొత్త ఉద్యోగాలు చూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. కొత్త సిబ్బందిని చురుగ్గా నియమించకూడదని క్లార్నా తీసుకున్న నిర్ణయం ఏఐ ఇప్పటికే ఎలా రూపాంతరం చెందుతోందనేదానికి ఒక నిర్దిష్ట ఉదాహరణగా పరిగణించాలని నిపుణులు చెబుతున్నారు. క్లార్నా వెబ్‌సైట్‌లో కొన్ని ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు పేర్కొంటున్నప్పటికీ ఇంజనీరింగ్‌లో ముఖ్యమైన పాత్రలకు మాత్రమే నియామకాలు చేస్తున్నారని వివరిస్తున్నారు. కాలక్రమేణా ఏఐ వారి కార్యకలాపాల్లో విలీనం అవుతున్నందున టెక్ కంపెనీలు తమ వర్క్‌ఫోర్స్ వ్యూహాలను క్రమంగా సర్దుబాటు చేస్తున్నాయని పేర్కొంటున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 09 - 05 - 2025



# బాలి ట్రిప్ అంతా వీల్ చైర్‌లోనే..

# స్నానం చేయలేకపోయానంటూ రష్మీ గౌతమ్ ఆవేదన

బుల్లితెర యాంకర్ రష్మీ గౌతమ్ ఆనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. నటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె జబర్దస్త్ షోతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ప్రస్తుతం జబర్దస్త్, శ్రీదేవీ డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోలతో బిజి బిజీగా ఉంటోంది యాంకర్ రష్మీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే రష్మీ గౌతమ్ ఇటీవల తాను అనారోగ్యానికి గురైనట్టు తెలుస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్మీకి ఓ సర్జరీ జరిగింది. భుజం నొప్పి తీవ్రంగా ఉండటంతో రష్మీ సర్జరీ చేయించుకుంది. అది జరిగిన రెండు నెలలకే రష్మీ మరో సర్జరీ చేయించుకుంది. గర్భాశయంలోని ఫైబ్రాయిడ్లు ఉండడంతో సర్జరీ చేసి వాటిని విజయవంతంగా తీసేశారు అని రష్మీ తన సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. నా హిమోగ్లోబిన్ లెవల్ ఐదు రోజుల్లో 9కి పడిపోయింది. ఈ ఏడాది జనవరి నుంచి నాకు బ్లీడింగ్ ఎక్కువ కావడం, దానికి తోడు భుజం నొప్పి కూడా తోడైంది. మార్చి 29 నుంచి అయితే నా పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కమిట్‌మెంట్లన్నీ వీలైనంత త్వరగా పూర్తి చేసుకొని ఏప్రిల్ 18న ఆపరేషన్ చేయించేసుకున్నానని చెప్పుకొచ్చింది. అయితే రీసెంట్‌గా బాలి ట్రిప్‌కి వెళ్లినట్టు తెలియజేసింది. సర్జరీ చేయించుకున్న రష్మీ అలా ఎలా వెళ్లింది అని అందరు అనుకున్నారు. కాని తాను తాజాగా ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసి అందరికి షాక్ ఇచ్చింది. ఏప్రిల్





24న బాలి వెకేషన్ కు వెళ్లింది రష్మీ. బాలి ట్రిప్ ప్లాన్ రెండు నెలలకు ముందే ఫిక్స్ అయ్యిందట. దీనికి తోడు తన పుట్టిన రోజు కూడా ఉండడంతో అనారోగ్యంతో ఉన్నా ట్రిప్ క్యాన్సిల్ చేయకుండా తప్పక బాలి వెళ్లాల్సి వచ్చిందని రష్మీ తెలిపింది. వెకేషన్ కు వెళ్లినా కూడా నడవలేకపోయిందట. వీల్ ఛైర్ లోనే తిరుగుతూ బాలి ట్రిప్ పూర్తి చేసిందట. ఊయల ఊగడం, జంపింగ్ లు, డైవింగ్ చేయడం, ఇసుకలో ఆడుకోవడం, వాటర్ రైడ్స్ చేయడం, డ్యాన్సింగ్ లాంటివి చేయలేదు. కనీసం చివరకు బీచ్ లో స్నానం కూడా చేయలేకపోయాను అంటూ రష్మీ పేర్కొంది. ఈ ట్రిప్ ఏమో కాని అమ్మ నన్ను జీవితాంతం దెప్పిపొడవడం గ్యారెంటీ అని పేర్కొంది.

# ఆరో తరగతిలో ఉన్నా.. బస్సులో ప్రైవేట్ పార్ట్స్‌పై..!’





బాలీవుడ్ భామ, బుల్లితెర నటి గౌతమి కపూర్ బీ టౌన్‌లో పరిచయం చేయాల్సిన పనిలేదు. సీరియల్స్‌తో పాటు పలు సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించింది. గౌతమి చివరిసారిగా కొరియన్ డ్రామా రీమేక్ అయినా గ్యారహ్.. గ్యారహ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లో కనిపించింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలతో బిజీగా ఉన్న గౌతమి తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్నతనంలో ఎదురైన ఓ షాకింగ్ అనుభవాన్ని పంచుకుంది. ముంబయిలో పాఠశాల ఇంటికి వస్తుండగా ఓ అపరిచిత వ్యక్తి తనతో అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపింది. తాను ఆరో తరగతిలో ఉండగా ఈ సంఘటన జరిగిందని గుర్తు చేసుకుంది. ఓ వ్యక్తి ఏకంగా తన ప్యాంట్ లోపలికి చేయి పెట్టాడని ఆ భయానక అనుభవాన్ని పంచుకుంది. అప్పుడు నా వయసు 12 ఏళ్లు కావడంతో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టిందని తెలిపింది. ఆ తర్వాత భయంతో వెంటనే బస్సుదిగి వెళ్లిపోయానని గౌతమి కపూర్ ఆ చేదు సంఘటనను వివరించింది. ఆ వ్యక్తి నన్ను అనుసరిస్తున్నాడా అని నేను ఆలోచిస్తూనే ఉన్నానని వెల్లడించింది. ఈ విషయాన్ని అమ్మతో చెప్పడానికి భయపడ్డానని గౌతమి చెప్పింది. ఈ సంఘటన జరిగినప్పుడు తాను తన స్కూల్ యూనిఫాంలోనే ఉన్నానని గౌతమి పంచుకుంది. ఇంటికి వచ్చి నా తల్లికి జరిగిందంతా వివరించానని తెలిపింది. వెంటనే ‘నీకు పిచి

## ఏజ్ తో పాటు క్రేజ్ పెరిగిపోతున్న ముద్దుగుమ్మ..

## ప్రతి హీరోకు త్రిషనే పర్ఫెక్ట్ ఛాయిస్ అంటున్న మేకర్స్



హీరోలు 40 ఏళ్లైనా స్టార్స్‌గా కొనసాగొచ్చు మన ఇండస్ట్రీలో.. కానీ హీరోయిన్లకు మాత్రం ఏజ్ లిమిట్ ఉంటుంది. పదేళ్లు స్టార్ హీరోయిన్‌గా కొనసాగితేనే అమ్మో అనుకుంటారు.. అలాంటిది 20 ఏళ్లైనా ఇంకా అదే రేంజ్ మెంటైన్ చేస్తున్నారు త్రిష. ఈమె క్రేజ్ చూస్తుంటే అందరికీ మతిపోతుంది. మే 4న ఈ బ్యూటీ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ స్టోరీ.. ఏజ్ 42.. కానీ క్రేజ్ మాత్రం ఇన్ఫినిటీ.. త్రిషకు మాత్రమే అప్లై అయ్యే ఫార్ములా ఇది. 23 ఏళ్లుగా హీరోయిన్‌గా కొనసాగుతూనే ఉన్నారు. ఇప్పటికీ ఈమె చేతిలో అరడజన్‌కు పైగానే లున్నాయి. ఈ ఏడాది విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ, ఐడెంటిటీ లతో వచ్చారు. త్వరలోనే విశ్వంభరతో రానున్నారు.. ఇందులో అవని పాత్రలో నటిస్తున్నారు త్రిష కృష్ణన్. స్టాలిన్ తర్వాత చిరుతో త్రిష నటిస్తున్న ఇది. ఓ వైపు లేడీ ఓరియెంటెడ్ లు.. ఇంకోవైపు స్టార్ హీరోల ల్లో వరస అవకాశాలతో తగ్గేదే లే అంటున్నారు త్రిష. ముఖ్యంగా సీనియర్లకు త్రిష తప్ప మరో ఆప్షన్ కనిపించట్లేదు. తెలుగులో చిరంజీవి.. తమిళంలో అజిత్, సూర్య, కమల్ లాంటి హీరోలు మళ్లీ మళ్లీ త్రిషతోనే నటిస్తున్నారు. వీటితో పాటు వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నారు ఈ సీనియర్ హీరోయిన్. 2025, మే 4తో 42 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు త్రిష. ఈ వయసులోనూ ఈమెకు హీరోయిన్‌గా వరస అవకాశాలు వస్తూనే ఉన్నాయి. అంతేకాదు.. ఫిజిక్ మెయింటేన్ చేయడంలోనూ త్రిష నెక్ట్స్ లెవల్. పాతికేళ్లుగా ఒకేలా కనిపిస్తూ టొవినో థామస్ లాంటి ఈ జనరేషన్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం విశ్వంభర, థగ్ లైఫ్, మోహన్ లాల్ రామ్, సూర్య 45 లతో బిజీగా ఉన్నారు త్రిష.

## చీరకట్టులో ఆకట్టుకున్న చందమామ..

# ప్రణీత అందానికి ఫిదా కావాల్సిందే









ప్రణీత సుభాష్.. కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం ల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రణీత 2010లో కన్నడ చిత్రం పోర్కి (తెలుగు చిత్రం పోకిరి రీమేక్)తో నటిగా అరంగేట్రం చేసింది. ఈ లో ఆమె దర్శన్ సరసన నటించింది. అదే సంవత్సరం తెలుగు చిత్రం ఎం పిల్లో ఎం పిల్లడో , బావ చిత్రాలతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టింది ప్రణీత సుభాష్.. కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం ల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రణీత 2010లో కన్నడ చిత్రం పోర్కి (తెలుగు చిత్రం పోకిరి రీమేక్)తో నటిగా అరంగేట్రం చేసింది. ఈ లో ఆమె దర్శన్ సరసన నటించింది. అదే సంవత్సరం తెలుగు చిత్రం ఎం పిల్లో ఎం పిల్లడో , బావ చిత్రాలతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టింది. బావ చిత్రంలో ఆమె తెలుగు గ్రామీణ అమ్మాయి పాత్రకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 2011లో ఉదయన్ చిత్రంతో తమిళ పరిశ్రమలోకి ప్రవేశించింది. పవన్ కళ్యాణ్ సరసన అత్తారింటికి దారేది చేసింది. ఇందులో ప్రణీత పాత్రకు సంతోషం జూరీ అవార్డు, ఫేస్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. ప్రణీత 2021 మే 30న వ్యాపారవేత్త నితిన్ రాజును వివాహం చేసుకుంది. వారికి 2022లో ఒక కుమార్తె (అర్ణా), 2024లో ఒక కుమాడు జన్మించారు. ఆమె సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది. ఈ చిన్నది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం ప్రణీత ల్లోకి తిరిగి ఎంట్రీ ఇవ్వాలని చూస్తుంది. ఆ క్రమంలోనే సోషల్ మీడియాలో క్రేజీ ఫోటోలను పంచుకుంటుంది ఈ బ్యూటీ. పెళ్ళైన కూడా ఏమాత్రం తగ్గని గ్లామర్ తో కవ్విస్తుంది ఈ భామ.

# నవ్వుతో చంపేస్తున్న నవ తార.. పూజిత పొన్నాడ క్యూట్ ఫొటోస్



పూర్తిచేసిన పూజిత, నటనలోకి రాకముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. ఇక ఈ అమ్మడు 2015లో “ఉప్మా తినేసింది” అనే లఘుచిత్రంతో నటనా రంగంలోకి అడుగుపెట్టింది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2016లో “తుంటరి” చిత్రం ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించింది పూజిత పొన్నాడ మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తెలుగు, తమిళ చలనచిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఆమె 1989 అక్టోబర్ 5న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించింది. పూర్తిచేసిన పూజిత, నటనలోకి రాకముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. ఇక ఈ అమ్మడు 2015లో “ఉప్మా తినేసింది” అనే లఘుచిత్రంతో నటనా రంగంలోకి అడుగుపెట్టింది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2016లో “తుంటరి” చిత్రం ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించింది, కానీ ఈ చిత్రం విజయం సాధించలేదు. కానీ నటన పరంగా మంచి మార్కులు కొట్టేసింది ఈ చిన్నది. ఇక రంగస్థలం లో నటించి ఆకట్టుకుంది. 2018లో వచ్చిన “రంగస్థలం” చిత్రంలో ఆది పినిశెట్టి ప్రియురాలి పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. రంగస్థలం చిత్రం ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఊపిరి, హ్యాపీ వెడ్డింగ్, మిస్ ఇండియా, ఓదెల రైల్వే స్టేషన్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పవన్ కళ్యాణ్‌తో “హరిహర వీరమల్లు” చిత్రంలో ఒక ప్రత్యేక గీతంలో నటించిందని తెలుస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332